A-000499

సంపుటము - IV
నంబరు - 2

10, మార్చి 19[illegible]
సోమవారం
(శక సం 1918
ఫాల్గుణం - [illegible] )

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
## అధికార నివేదిక

### విషయసూచిక

పేజి నెం


సంతాప ప్రతిపాదన : 10[illegible]

ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్ మాజీ
గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి మృతిపట్ల సంతాపము


---


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము,
హైదరాబాదునందు ముద్రించబడినది
1997

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎన్ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి వై సీతాదేవి |
| | : | శ్రీ జి అప్పల సూర్యనారాయణ |
| | : | శ్రీమతి కె ప్రతిభాభారతి |
| | : | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | : | శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ |
| | : | శ్రీ డి రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి సుబ్బారావు |
| | : | శ్రీ ఎస్ డి కమాలాకర్ |
| | : | శ్రీ ఎమ్ హెచ్ కేశవరావు |
| | : | శ్రీ కె తుల్జానందసింగ్ |
| | : | శ్రీ అహమద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి వి సత్యనారాయణ |
| | : | శ్రీ కె వి డేవిడ్ జ్ఞానకన్ |
| | : | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | : | శ్రీ ఆర్ భాస్కరన్ |
| | : | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | : | శ్రీ ఆర్ అంజయ్య |
| | : | శ్రీ సయ్యద్ అహమ్ఢ |
| | : | శ్రీ ఎస్.వి రామిరెడ్డి |
| | : | శ్రీమతి వి జయకుమారి |
| | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | : | శ్రీ పి కాశిరాజు |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ వి. లక్ష్మినారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదవ సమావేశము : పంతొమ్మిదవరోజు)

---

సోమవారము, మార్చి 10, 1997

---

(సభ ఉదయం 9 00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు )

## సంతాప ప్రతిపాదన

"ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్ మాజి గవర్నర్

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి మృతిపట్ల"

**Mr. Speaker** :- As all Hon'bel Members are aware we have issued a revised agenda Today, we will have only condolence motion On behalf of the Chief Minister the Minister for Finance and Legislative Affairs will move the condolence motion

**Sri P. Ashok Gajapathi Raju** .- Mr. Speaker, Sir, with you kind permission and on behalf of the Chief Minister I move the following resolution:

"This House places on record its deep sense of sorrow at the demise of Dr. Bezawada Gopala Reddy, Former Chief Minister of Andhra Province, Former Governor of Uttar Pradesh, Poet, Orator, Freedom Fighter and above all, Veteran of Indian Politics and conveys its deep sense of sympathy to the Members of the bereaved family".

**Mr. Speaker** .- Motion moved.

**Sri P. Ashok Gajapathi Raju** - Mr. Speaker, Sir, Sri Bezawada Gopala Reddy was born on 5th August, 1907 in Butchireddipalem of Kovur Taluq in Nellore district. He gave up his high school education in response to the Non-Co-operation Movement. He studied at the Andhra Telugu Kalasala in Machilipatnam between 1921 and 1924 He completed his Degree from the Viswa Bharathi, Santhinikethan in 1927. He took part in Salt Satyagrana at Mypadu and was sentenced first on 26 5 1930 He was sentenced again on 1.9 1930 He was a Member of the All India Congress Committee for some time since 1931 He was the General Secretary of the A.P.C C. in 1931 and was again sentenced for 18 months from 26 5 1932, for participating in the Civil Disobedience Movement. He was elected to the Composite Madras Legislative Assembly in February, 1937 He was the

Minister for Local Administration in the Composite Madras State from 14.7 1937 to 30 10.1939 Again, in connection with the Freedom Movement he was sentenced from 26.11.1940 and again he was sentenced because of the Quit India Movement on 15 10 1942 Even after the expiry of various sentences he was detained in various jails in our country. He was elected as M.L.A. in 1946. He was Minister for Finance from 23 3 1947 to 8.2 1952 He was elected as the President of the A P.C.C. in December, 1953 He was again elected to the Andhra Legislative Assembly in 1955 He was the Chief Minister of Andhra State from 28.3.1955 to 1 11 1956 Again, he joined the Àndhra Pradesh Government on 30.11 1956 as the Home Minister and later took charge of the Minister for Finance from Apil, 1957. He was elected to the RajyaSabha in 1958 and 1960 Again he was elected to the Lok Sabha in February, 1962. He was Minister in the Central Cabjnet from 2 4.1958 to 1 9 1963 and after that, he was the Governor of Uttar Pradesh from 1 5 1967 to 1.7 1972. He was the President of the Telugu Basha Samithi since 1947 and the Andhra Pradesh Sahitya Academy since 7.8.1957

Sir, he had a chequered career and we all owe a debt of gratitude to all our freedom fighters who have, today, made freedom a reality in our country. Besides his political achievements in the social and cultural fields including literary field he was very well known and had taken a very active interest. In his demise the nation has lost a great Statesman

Sir, I request the House, through you, to pass this resolution

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆదివారం ఉదయం కన్ను మూయడం జరిగింది వారు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు వారు చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాటం జరిపిన వ్యక్తి. వారు 5 8 1907లో బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లాలో జన్మించడం జరిగింది శ్రీ పట్టాభిరామిరెడ్డి, సీతమ్మకు సుపుత్రుడు వారు విద్యార్థి దశలోనే రాజకీయాలలో, సాహిత్యరంగంలో చురుకుగా పనిచేసిన వ్యక్తి. తండ్రితో పాటు 7 సంవత్సరాల వయసులోనే మహాత్మాగాంధీ కార్యక్రమాల్లో పాల్గొని వారి సందేశాన్ని విని స్వాతంత్ర్య సమరంలో పాల్గొనాలన్న ఆలోచన ఆ రోజుల్లోనే వారికి రావడం జరిగింది 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930-36లో బ్రిటిష్ వారి పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన వ్యక్తి 1938లో లక్ష్మీకాంతమ్మను వివాహం ఆడి వివాహం అయిన రెండు సంవత్సరాలకు 4 సంవత్సరాలపాటు జైలుకు వెళ్లడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో పి.సి.సి జాయింటు సెక్రటరీగా, పి.సి.సి అధ్యక్షునిగా ఎన్నో పదవులు అలంకరించడం జరిగింది. 1937 జులై 14వ తారీఖున శ్రీ రాజగోపాలాచారి క్యాబినెట్‌లోమంత్రిగా ఉన్న సంగతి

మనందరికి తెలిసిందే వారి క్యాబినెట్‌లో చాలా చిన్నవయస్సులో ఉండినవారు వీరె 1955లో ఆంధ్రరాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా రావడం జరిగింది 1958లో సెంట్రల్ మంత్రిగాను 1967 నుంచి 1972 వరకు ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పనిచేయడం జరిగింది తాను మొత్తం స్వాతంత్ర్య సమరంలో 5 సార్లు జైలుకు వెళ్ళడం జరిగింది సాహిత్యవేత్తగా పేరు ప్రఖ్యాతులు గాంచిన వ్యక్తి 1978లో ఆమె అనే రచనలతో సాహిత్యలోకంలోకి ప్రవేశించారు ఆమె పంచం పేరుతో ఆమెజాడలు, ఆమె నీడలు, ఆమె తళుకులు, ఆమె చిసురులు వంటి రచనలు కూడా రచించడం జరిగింది 1990లో గులాబీరేకులు అని, 1993లో శాదాముని
9 10 ఉ॥ దీప్తులు, 1991లో హంసతూలికలని, ఇవి అన్నీ వారు రచించడం జరిగింది. ముఖ్యంగా గోపాలరెడ్డి గారు 1957 నుంచి 82 వరకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ అధ్యక్షులుగా పనిచేశారు. ఈ మధ్యనే వారి 90వ జన్మదినోత్సవాన్ని హైదరాబాదు సిటీలో జరుపుకోవడం జరిగింది. వారు కాంగ్రెస్ పార్టీ కొరకు, దేశ స్వాతంత్ర్యం కొరకు, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి, దేశాభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి అలాంటి వ్యక్తి ఈ రోజున మన మధ్యలేకుండా పోయినందుకు ఎంతో చింతిస్తున్నాను. వారి మరణం దేశానికి తీరని లోటు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. వారి కుటుంబానికి మా కాంగ్రెస్ పార్టీ తరపున సానుభూతిని తెలియజేస్తూ వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి (నర్సపూర్) :- అధ్యక్షా, గౌరవనీయులైన బెజవాడ గోపాలరెడ్డిగారి మరణం పట్ల ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా పార్టీ బలపరుస్తున్నది. ఆయన విద్యార్థి దశలోనే 1930 నుంచి 1933 వరకూ జైలులో వుండడం జరిగింది. ఆయన గాంధీజీ సిద్ధాంతాలకు ప్రభావితుడై స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా వారు ఎన్నోసార్లు జైలుకు పోవడం జరిగింది. వారు స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన పాత్ర వహించారు. అంతేకాక వారు నిస్వార్థంగా మన రాష్ట్రానికి, దేశానికి కూడా ఎంతో సేవ చేసారు. వారు స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించడమే కాక ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా అనేక ఉన్నతమైన పదవులను నిర్వహించడం జరిగింది. అలాంటి వ్యక్తి మరణంవల్ల దేశానికి తీరని నష్టం వాటిల్లింది కాబట్టి నేను ప్రత్యేకంగా వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ కమ్యూనిస్టు పార్టీ తరపున వారి మరణం పట్ల తీవ్రమైన సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :- అధ్యక్షా, డాక్టర్ బెజవాడ గోపాల్‌రెడ్డి గారి మరణం పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రి గారి తరపున శాసనసభా వ్యవహారాలు మరియు ఆర్థిక శాఖామాత్యులైన శ్రీ అశోక్ గజపతిరాజుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను శ్రీ బెజవాడ గోపాల్‌రెడ్డిగారు నెల్లూరు జిల్లాలోని ఒకసంపన్నమైన కుటుంబంలో జన్మించినప్పటికీ దేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, 5,6 సార్లు జైలుకు వెళ్లడం జరిగింది. ఆయన మచ్చలేని నిష్కళంక దేశభక్తుడిగా ఎన్నో పదవులు నిర్వహించారని మనం చెప్పుకొంటుంటాం. అంతేకాకుండా ఆయన ప్రముఖ సాహితీవేత్త కూడా ఆయన 13 ఏళ్ల వయసులోనే స్కూలుకు స్వస్తి చెప్పి, ఆ తరువాత శాంతినికేతన్‌లోచేరి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి పట్టా పుచ్చుకోవడమే కాకుండా ఒరియా, బెంగాలీ, హిందీ, ఉర్దూ మొదలైన 11 భాషలలో ఆయన ప్రావీణ్యాన్ని సంపాదించారని

కూడా చెప్పుకొంటుంటారు అయన సాహిత్యరంగానికి సేవ చేయడంతో పాటు దేశ స్వాతంత్ర్య సమరంలో తనవంతు పాత్రను నిష్కళంక దేశభక్తుడిగా నిర్వహించారు ఆయన ఆంధ్ర రాష్ట్రముఖ్యమంత్రిగా, ఆర్థికమంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నరుగా వయోవృద్ధుడైనప్పటికీ ఆయన మాతృభాష మీద వున్న అభిమానంతో, తెలుగువాళ్లను కలుసుకోవాలన్న తపనతో తెలుగు మహాసభలకు హాజరయ్యారు జాతస్య మరణం ధృవం అన్నారు పెద్దలు, అంటే పుట్టిన ప్రతి ప్రాణీ గిట్టక తప్పదు కాని ఇలాంటి అరుదైన వ్యక్తులు కొంత మందే ఉంటారు అలాంటి దేశభక్తులను సంస్మరించడం మన బాధ్యత అందువల్ల మా పార్టీ తరుపున ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ వారి మరణంపట్ల మా పార్టీ తరుపున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- అధ్యక్షా, బెజవాడ గోపాలరెడ్డి గారు నెల్లూరు జిల్లాలోని ఒక చిన్న గ్రామంలో జన్మించి కేవలం ఆంధ్ర రాష్ట్ర ప్రజల హృదయాలపైనే కాకుండా యావత్ భారతదేశ ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసిన ఆంధ్రుడని మనం చెప్పవచ్చు సహజంగా రాజకీయాలలో వున్నటువంటి వ్యక్తులు ఉన్నత పదవులను ఆశించడం, పదవుల కోసం పోరాటాలు చేయడం, గెలవడం, ఓడిపోవడం - ఇలా వారి జీవితాలలో ఎన్నో ఒడిదుడుగుల్ని ఎదుర్కోవడం జరుగుతుంది కాని బెజవాడ గోపాలరెడ్డి గారు వారి జీవితంలో రాజకీయంగా ఎన్నో ఒడిదుడుగుల్ని ఎదుర్కొన్నప్పటికీ అయన కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా సాహితీరంగంలోనూ, కళారంగంలోనూ తనదైన ప్రత్యేకమైన గుర్తింపును మనలో వదిలి వెళ్లిన వ్యక్తి అని చాలా స్పష్టంగా చెప్పవచ్చు ప్రముఖులు మరణించినప్పుడు పత్రికలలో ప్రత్యేకంగా వార్తలు వ్రాస్తుంటారు కాని ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలలో బెజవాడ గోపాల్‌రెడ్డి గారి గురించి ప్రత్యేకంగా చెప్పవలసి వుందని పత్రికలు నొక్కి చెప్పడం జరిగింది బెజవాడ గోపాలరెడ్డిగారు కాంగ్రెస్ పార్టీలో వుండడం కాంగ్రెస్ వారి అదృష్టం వారి మరణం కాంగ్రెస్ పార్టీకి నష్టమే కాకుండా ఆంధ్ర రాష్ట్రంలో అందరికీ నష్టంగానే నేను భావిస్తున్నాను వారి జీవితంలో ప్రత్యేకతలను చూడాలంటే - వారు స్వాతంత్ర్యానికి పూర్వం దాదాపు అరడజను సార్లు జైలుశిక్షను అనుభవించడమే గాకుండా రవీంద్రనాథ్ ఠాగూర్ గారి శాంతినికేతన్‌లో దాదాపు 5 సంవత్సరాలు గడిపి ఆనాడు బెంగాల్‌లో అతివాద, మితవాద ఉద్యమాలకు ప్రత్యక్ష సాక్షిగా వున్నప్పటికీ అతివాద, మితవాదాల వైపు మొగ్గు చూపక మధ్యేమార్గాన్ని ఎంచుకొని తమ సుదీర్ఘమైన 90 సంవత్సరాల జీవన పోరాటంలో విశిష్టమైన రాజకీయ విజ్ఞతను ప్రదర్శించడం జరిగింది వారి రచనల గురించి ఇంతకుముందు జనార్ధన్ రెడ్డి గారు చెప్పడం జరిగింది అంతేకాకుండా వారు ఇక్బాల్ తదితర కవుల రచనలను అనువాదం చేసి ప్రచురించడం జరిగింది వారు 29వ ఏటనే రాజగోపాలాచారి గారి నేతృత్వంలోని మంత్రివర్గంలో మంత్రిగా వుండడాన్ని దేశవ్యాప్తంగా చెప్పుకొన్నారు తదుపరి ఆయన మన రాష్ట్రంలోనూ, ఉత్తరప్రదేశ్ గవర్నరుగానూ ఎన్నో ఉన్నత పదవులను అలంకరించినప్పటికీ నిక్కచ్చిగా, నిర్ద్వంద్వంగా ఏ విషయాన్నైనా ఖండించడం ఆయన ప్రత్యేక స్వభావమని అందరూ చెప్పుకొంటారు అలాంటి వ్యక్తి ఈనాడు మరణించినందుకు వారి కుటుంబానికి మా పార్టీ తరుపున సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

شری محمد امان اللہ خان : ۔بجواڑہ گوپال ریڈی صاحب کے انتقال پر جو تعزیتی قرار داد چیف منسٹر کی طرف سے اشوک گجپتی راجو صاحب جو وزیر فینانس ہیں ۔ یہ جو قرار داد پیش کئے ہیں ۔میں اسکی تائید کرتا ہوں ۔ بجواڑہ گوپال ریڈی صاحب کے تعلق سے ہم بچپنے ہی سے سنتے آئے ہیں کہ وہ ایک بہت ہی بڑے مجاہد آزادی تھے ۔ وہ اپنا نمایاں مقام رکھتے تھے ۔ ۱۹۰۷ء میں نیلور ضلع کے ایک گاؤں میں پیدا ہوئے تھے ۔ نہ صرف وہ آندھرا پردیش بلکہ سارے ہندوستان میں سیاسی مقام رکھتے تھے ۔ وہ آندھرا پردیش کے ایک باشندے کی حیثیت سے اچھے کارنامہ انجام دیئے تھے ۔ہندوستان کی آزادی کیلئے ان کا نام مجاہد آزادی کی فہرست میں سرفہرست تھا ۔ وہ کئی مرتبہ انگریزوں کے زمانے میں جیل بھی جا چکے تھے ۔ آزادی سے پہلے آندھرا ریاست میں وہ چیف منسٹر کی حیثیت سے خدمت بھی انجام دیئے تھے ۔ آندھرا پردیش بننے کے بعد یہاں کے ہوم منسٹر بنے اور اس کے بعد اتر پردیش کے گورنر کی حیثیت سے خدمت انجام دیئے ۔حقیقت میں آج ہم جو تعزیت منا رہے ہیں ان کے اچھے کارنامے ہیں ۔ سیاست میں رہ کر کرپشن سے دور رہ کر ملک اور قوم کے لئے اچھے خدمات کئے ۔ وہ سیاست میں صرف اسلئے داخل ہوئے کہ اسٹیٹ اور ملک کیلئے خدمت کر سکے ۔آج جو تعزیت پیش کر رہے ہیں ان کے کارناموں کو لیکر سیاست کو پاکیزگی بنانے کی ضرورت ہے ۔بہرحال ان کا جو خاندان ہے ان کے غم میں میں اور ہماری پارٹی برابر کی شریک ہے ۔میں اس قرارداد کی تائید کرتا ہوں ۔

9 20 ఉ॥ శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి (పాతపట్నం) :- అధ్యక్షా, ఈనాడు జాతి యావత్తు ఒక మహా నాయకుడిని కోల్పోయిన దురదృష్టకరమైన సంఘటన జరిగింది బెజవాడ గోపాలరెడ్డి గారి మరణం పట్ల మా పార్టీ తరుపున సానుభూతిని తెలి॰ చేస్తూ, ముఖ్యమంత్రిగారి తరుపున అశోక్ గజపతిరాజుగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. కొందరు వ్యక్తులు మరణించడం జాతికే దురదృష్టకరమైన సంఘటన రోజురోజుకి నైతిక విలువలు దిగజారుతున్న వాతావరణంలో, వ్యవస్థలో, మచ్చలేని స్వచ్ఛమైన నాయకులు మరణించడం అనేది చాలా తీవ్రమైన నష్టం "జయంతితే సుకృతిహః రససిద్ధ కవీశ్వరః తేషాం యశః కాయే-జరామరణజం, భయంనాస్తి" అని భర్తృహరి చెప్పారు మానవత్వం పరిమళించిన, మానవత్వం మూర్తీభవించిన, నైతిక విలువలు కలిగిన మానవతామూర్తులు సమాజశ్రేయస్సు కోసం అనుక్షణం తపిస్తూ, సమాజాన్ని పురోభివృద్ధితో పయనం చేయించగలిగిన సాహిత్యాన్ని సృష్టించగలిగిన కవులు మరణించి కూడా, జరామరణం - చావు పుట్టకల వల్ల భయం లేని వారియి, చిరకీర్తివంతులుగా, శాశ్వతంగా మానవ హృదయాలలో నిలిచిపోతారు అంటే అందుకు బెజవాడ గోపాలరెడ్డిగారు ఒక నిదర్శనం నిజంగా వారిని తలుచుకుంటే, మానవత్వం పరిమళించి, గుభాళించి, ఒకమంచి మల్లె పందిరి వంటి అనుభవమే గుర్తుకు వస్తుంది. అటువంటి భావుకత వారి సొత్తు అటు సాహిత్యంలో, ఇటు రాజకీయాలలో తన కలాన్ని, గళాన్ని ఝళిపించి, రెండిటినీ ఆయుధాలుగా మార్చుకుని సమాజాన్ని ముందుకు తీసుకుపోవడానికి వారి శాయశక్తులా కృషి చేసిన మహోన్నతమైన, మానవతామూర్తి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు. ఆయన తన 14 వ ఏటనే పాఠశాల విద్యను వదిలిపెట్టి, గాంధీజీ ప్రేరణతో, జాతీయ ఉద్యమంలోకి ప్రవేశించిన త్యాగమూర్తి. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన సాగించే పోరాటానికి ఆనాడునాంది చేసుకుని, ఉద్యమాలకు ఊపిరిపోసిన మహావ్యక్తి బెజవాడ గోపాలరెడ్డిగారు. పట్టాభి సీతారామయ్య గారి వంటి వారితో జాతీయ పాఠశాలలో శిక్షణ పొందిన విద్యార్థి ఆయన అన్నిటికీ మించి, ఏ శాంతిని స్థాపించాలని, ఈ కులాలకు, మతాలకు అతీతమైనటువంటి సమ సమాజాన్ని స్థాపించాలనే ధ్యేయంతో, కలకత్తాలో రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించిన శాంతినికేతన్‌లో శిక్షణ పొందిన విద్యార్థి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు శాంతినికేతన్‌లో చదువుకోవడం ఒక వరం. అక్కడ చదువుకున్నవారు పూర్తిగా మానవత్వ దృక్పధంతో ఉంటారనడానికి కొన్ని సంఘటనలు ఉన్నాయి ఆనాడు నెహ్రూ గారు శాంతినికేతన్‌ను సందర్శించినప్పుడు - భారతదేశం మీద చైనా దురాక్రమణకు దిగితే వారన్నారు. భారతదేశం శాంతికాముక దేశం. అటువంటి భారతదేశం మీద చైనా దురాక్రమణకు వస్తోందని చెప్పి, దీనిని మీరు సపోర్ట్ చేస్తారా అంటే అక్కడున్న వారిలో ఒక విద్యార్థి లేచి, ఎట్టి పరిస్థితిలోనూ ఇది సమర్థించే విషయం కాదు, భారతదేశ శాంతి కాముకత కోసం ప్రతి విద్యార్థికి రక్షించే బాధ్యత ఉంది మీరు మాకు అనుమతి ఇస్తే మేము కూడా యుద్ధానికి వెడుతాము అని అన్నాడట. అతడిని నెహ్రూగారు అభినందించి 'ఎవరు నీవు' అని అడిగితే చైనా నుంచి వచ్చినట్లు ఆ విద్యార్థి సమాధానం చెప్పాడు. అంతే ఈ దేశాలకు, ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అతీతమైన ఉన్నత విద్యాభ్యాసం శాంతినికేతన్‌లో జరిగింది అనడానికి ఇది ఒక ఉదాహరణ? అటువంటి సంస్కారం కలిగిన విద్యను అభ్యసించిన వ్యక్తి గోపాలరెడ్డిగారు. అదే పాఠశాలలో చదువుకునే లక్ష్మీకాంతమ్మగారిని వారు వివాహం చేసుకోవడంలో వారి సంస్కారం అర్థం అవుతుంది అటువంటి మానవతామూర్తి, అటువంటి

సంస్కరణవాది, అటువంటి నిజమైన రాజకీయ విలువలు కాపాడగలిగిన దిట్ట వారు రోజురోజుకి ఈనాడు మచ్చలతో కుళ్లిపోతున్న రాజకీయ వ్యవస్థలో, స్వచ్ఛమైన రాజకీయ నాయకుడిగా అనేక పదవులను నిర్వహించికూడా, పదవులకు వన్నె తెచ్చిన బెజవాడ గోపాలరెడ్డి గారి మరణం చాలా దురదృష్టకరం ఆయన రాజకీయవేత్తగానే కాకుండా, సాహిత్యాభిమానిగా, సాహిత్యాభిలాషిగా, సాహిత్యవాదిగా, సాహిత్యమూర్తిగా అనేక రచనలు చెయ్యడం జరిగింది ఇక్బాల్, రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాలకు స్వయంగా వారు అనువాదం చేసి జాతీయ సాహిత్య అకాడమీ అనువాద పురస్కారాన్ని పొందిన వారు అటువంటి వారి మృతి కాంగ్రెస్ పార్టీకే కాదు, ఆంధ్రప్రదేశ్‌కే కాదు, జాతి యావత్తుకూ తీరని లోటు ఆనాడు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి, రాజగోపాలాచారి గారి శిష్యులుగా, వారి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసి, ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసి, చివరకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి ఆనాడు తెలంగాణా, ఆంధ్రలను సమైక్యం చెయ్యడానికి పోరాటం చేసిన మహోన్నత నాయకులు బెజవాడ గోపాలరెడ్డిగారు వారి మరణం పట్ల మా పార్టీ తరఫున తీవ్రమైన సానుభూతిని వ్యక్తం చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను

శ్రీ జె వెంకటరెడ్డి (మార్కాపురం) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, బెజవాడ గోపాలరెడ్డి గారి మరణం పట్ల, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను 90 సంవత్సరాలు జీవించిన పరిపూర్ణ వ్యక్తిగా, మంచి వ్యక్తిగా, నీతి నిజాయితీలకు, మానవత్వానికి మారు పేరుగా పేరు పొంది, పరిపూర్ణ జీవితాన్ని గడిపిన బెజవాడ గోపాలరెడ్డి గారు 5.8.1907లో బుచ్చిరెడ్డిపాలెంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించి, అనేక పదవులను అలంకరించి, పదవులకే వన్నె తెచ్చిన వ్యక్తి ఆయన అటువంటి వారు మన మధ్య లేకపోయినా, వారి స్మృతులను గుర్తుపెట్టుకుని వారి ఆశయాల బాటలోనడిచే బాధ్యత మనకు ఉంది వారు తమ 14వ సంవత్సరంలోనే విద్యను మానుకుని, రాజకీయరంగంలోకి, స్వాతంత్ర్య ఉద్యమంలోకి దిగారు. గాంధీజీ శిష్యునిగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, జైలుకి వెళ్లి, స్వాతంత్ర్యం తెచ్చిన నాయకులలో మహావ్యక్తి ఆయన అదేరకంగా 1921లో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు వారి 29వ సంవత్సరంలో 1937నుంచి 1972 వరకూ అనేక పదవులు నిర్వహించారు 29వ సంవత్సరంలోనే 1937లో మద్రాస్ ప్రెసిడెన్సీలో రాజగోపాలాచారి గారి మంత్రివర్గంలో పని చేశారు 1955-56లో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేశారు. 1958-60 మధ్యలో నెహ్రూ గారి మంత్రివర్గంలో చేశారు 1967-72 మధ్యన ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పనిచేశారు. వారి రాజకీయ జీవితంలో భాగంగా భోగరాజు సీతారామయ్య గారి వంటి వారితో జాతీయ కళాశాలలో ఉండి, రవీంద్రనాథ్ ఠాగూర్ గారి శాంతినికేతన్‌లో విద్యను అభ్యసించి, కవిగా, రచయితగా పేరు తెచ్చుకుని, స్వయంగా గాలిబ్, ఠాగూర్ రచనలను అనువదించారు 'ఆమె' అనే సంపుటితో ప్రారంభించి కవిత్వాన్ని వ్రాశారు 1948 నుంచి 86 సంవత్సరం వరకూ తెలుగు భాషా సమితి అధ్యక్షుడిగా పని చేశారు 57-83 వరకూ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షుడిగా 1963-68 మరియు 1978-88 మధ్యన కేంద్ర సాహిత్య అకాడమీలో కార్యవర్గం సభ్యుడిగా పనిచేశారు. 1989లో వారు జ్ఞానపీఠ్ అవార్డును పొందారు 'పెద్ద మనుషుల ఒప్పందం'లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా, రాష్ట్ర ప్రతినిధిగా

వెళ్లి, ఆంధ్రప్రదేశ్ తరుపున మాట్లాడారు వారి సతీమణి కూడా శాంతినికేతన్‌లో విద్యను అభ్యసించారు వారు నెల్లూరుకే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా, భారతదేశానికి వన్నె తెచ్చిన వ్యక్తిగా వారిని అభినందిస్తూ, వారి మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను

9 30 ఉ॥ శ్రీమతి కె ప్రతిభాభారతి (ఎచ్చెర్ల) :- అధ్యక్షా, బెజవాడ గోపాలరెడ్డి గారియొక్క మరణం దేశానికి తీరని లోటు మన రాష్ట్రం ఉన్నత మానవతా విలువలు పాటించిన ఒక దేశ భక్తుని, ఒక సాహిత్య వేత్తను, కీర్తిప్రతిష్టలు పొందిన మహావ్యక్తిని, ఒక మహానుభావుడిని కోల్పోవడం జరిగింది బెజవాడ గోపాలరెడ్డిగారు అనేక సందర్భాలలో పలుమార్లు విద్యార్థి దశ నుంచి జైలుకు వెళ్లడం జరిగింది 1921లో మహాత్మాగాంధీ స్వరాజ్యసాధన కోసం ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమంలో విద్యార్థి దశలో పాల్గొని వారు అరెస్టు అయ్యారు అంతేకాకుండా వారు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్లడం జరిగింది 1940లో వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయ్యారు 1942 అగస్టులో మహాత్మాగాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని వారు అరెస్టు కావడం జరిగింది బందరులో స్థాపించిన శాంతినికేతన్‌లో చేరి బి ఎ పట్టా పొందారు వారు అనేక రకాలైన పదవులు పొందారు మొట్టమొదట తన 29వ సంవత్సరంలో 1937లో ఉమ్మడి మద్రాసు గవర్నమెంటులో రాజాజీ యొక్క మంత్రివర్గంలో లోకల్ బాడీస్ మినిస్టర్‌గా పని చేశారు కర్నూలు రాజధానిగా 1955లో ముఖ్యమంత్రిగా పనిచేశారు 1956లో నీలం సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రి అయినప్పుడు వారు పైనాన్స్ మినిస్టర్‌గా చేసి ఇవ్వాళ మనం అందరం పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్న రవీంద్రభారతిని వారు పైనాన్స్ మినిష్టర్‌గా ఉన్నప్పుడు నిర్మించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 1958 నుంచి 1963 వరకు నెహ్రూ గారి క్యాబినెట్‌లో మినిస్టరుగా పని చేశారు. 1967 నుంచి 1972 వరకు భారతదేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన యు పి గవర్నరుగా పనిచేయడం జరిగింది ఎన్నో రకాలైన పదవులు చేసి మంచి విలువలు కలిగిన వ్యక్తిగా నాటి నుంచి నేటి వరకూ సాహిత్య సార్వత్రిక కార్యక్రమాల్లో పాల్గొంటూ మంచి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన బెజవాడు గోపాలరెడ్డి గారి మరణం ఈ దేశానికి తీరని లోటు వారి ఆత్మకు శాంతి కలగాలని, కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి) :- అధ్యక్షా, తమరి ద్వారా ముఖ్యమంత్రి గారి తరుపున అశోకగజపతిరాజు గారు శాసనసభ ముందు పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను

ఈనాడు ఇటువంటి మహావ్యక్తిని కోల్పయామంటే, ఆ మహావ్యక్తి యొక్క గుణగణాలను, రాజకీయ జీవితాన్ని జీర్ణించుకుంటూ వారి యొక్క అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నం చేసినప్పుడు మన అందరికీ ఆయన మనలో ఉన్నట్లే కాకుండా మనకందరికి ఆదర్శవంతుడైన జీవితాన్ని ఇవ్వగలిగిన మహానుభావునిగా అయనను ఈ రకంగా వాడుకోవచ్చు

ఆ మహానుభావుడు మీరు, నేను పుట్టక ముందు నుంచి రాజకీయాల్లో ఉండడమే కాకుండా అనేక పదవులు చేస్తూ నీతినిజాయితీలు కలిగి ఉన్నారు. ఒకసారి పదవి దిగిపోయేలోపల ఎన్నో ఆరోపణలతో బాధపడే లోపల దశాబ్దాలు, దశాబ్దాలుగా సుమారు 70 సంవత్సరాలు

రాజకీయ జీవితాన్ని అనుభవించిన వ్యక్తి ఒక మాట, మచ్చలేకుండా జీవితాన్ని గడపడం అంటే ఎంతో గొప్ప విషయం ఎన్నడూ కూడా నీతినిజాయితీ గురించి ఆయన ప్రత్యేకంగా మాట్లాడిన విషయం కూడా మనం ఎక్కడా వినలెదు చాలా జాగ్రత్త నీతి నిజాయితీతో బ్రతికిన మహావ్యక్తి కుమారస్వామి రాజు గారు ఫార్మర్ చీఫ్ మినిస్టర్, కంపోజిట్ స్టేట్ మద్రాసులో ఉన్నప్పుడు కుమార స్వామి రాజు గారికి వీరు చాలా సన్నిహితులు గోపాలరెడ్డి గారు, కుమార స్వామి రాజు గారు నెహ్రూ గారికి చాలా ఆత్మీయులు. చిన్న వయసులోనే వీరు నెహ్రూ గారికి సన్నిహితులు. నెహ్రూ గారితో వీరిద్దరికి స్నేహసంబంధాలుండేవి సౌత్ ఇండియా అంటె ప్రత్యేకంగా వీరిద్దరికి పెద్ద స్వతంత్ర్యం నెహ్రూ గారి దగ్గర ఉండెది ఆ రీత్యా ఈయన ఎన్నో రకాలుగా రాష్ట్రానికి సేవ చేసుకునే భాగ్యం దక్కింది.

మాగుంట సుబ్బరామిరెడ్డి గారికి ఈయన బంధువు గత సంవత్సరం ఆయిన సంవత్సరీకాలకు వెళ్లినప్పుడు ఆయనతో కలసి కూర్చుని భోజనం చేసిన తరువాత అందరమూ కూర్చున్నాము ఆయన స్వభావం ఎంతో సున్నితం నీతి గురించి ఎంత చక్కగా చెప్పారంటే ఒక ఉదాహరణ చెబుతాను హైదరాబాద్‌లో ప్రోగ్రాం ఉంది వెళ్లాలి నేను హైదరాబాద్ ప్రోగ్రాంకి వచ్చినప్పుడు ఎక్కడ ఉండాలి, ఆ తరువాత కారులో వారు రిసీవ్ చేసుకోవాలి అన్న దానికి పక్క నుంచి ఒక చుట్టం ఆయన వచ్చి హైదరాబాదు ఫోన్ చేస్తాను అంటే ఆయన వద్దు ఒక కార్డు రాస్తే పోలా, ఫోను ఎందుకు? ఎస్ టి డి కి రూ 10 లు అవుతుంది వెస్ట్ అని చేయడం ఎందుకు కార్డు వ్రాస్తాను అని ఆయన ప్రత్యేకంగా కార్డు వ్రాశారు కాని టెలిఫోన్ చేయడానికి ఒప్పుకోలేదు. ఎంత జాగ్రత్తగా ఆయన నడుచుకున్నారన్నది ఒక ఉదాహరణ నాకు అర్థం అయింది అటువంటి పెద్ద మనిషి వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి వారు ఆయన అడుగుజాడలోనడిచే రోజు ఆసన్నమయింది.

ప్రత్యేకంగా ఆధ్యాత్మికమైన మనస్తత్వం కాబట్టి చిన్న కవిత ఆఖరి రోజులలో వారు వ్రాసుకున్నది తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

> "మరణం పెద్ద రాతిబండ - ముందుకు లాగలేము, వెనక్కు తోయలేము
> చావాలని నదిలో పడితే రెండు వారాలు ముళ్లుల మధ్య ఆసుపత్రిలో
> ఆఖరి చూపుల చావును నెట్టాలని ఆమెరికా బయలుదేరితే కఫం
> ముఖమున దాల్చించి, చావు మహమ్మారి నెట్టుకు వస్తున్న
> ఘడియ తప్పని పుష్కర ముహూర్తం అది."

ఆఖరి క్షణం దాకా తెలుగు మహాసభలలో ఎంతో ఓపికగా పాల్గొన్నారు ఆఖరి క్షణం దాకా జీవితాన్ని త్యాగం చేసి తనను నమ్ముకున్న పత్రి కార్యక్రమంలో పాల్గొంటూ చావును ధైర్యంగా స్వీకరించి, చావుకు బెదరకుండా హాయిగా కళ్లు మూసిన ఎక్కడో అరుదైన అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోయినా ఆయన జీవితం చిరస్థాయిగా మన దగ్గర ఉంటుందని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ. మాధవరెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి తరుపున అశోక్ గజపతి రాజు గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను బెజవాడ గోపాలరెడ్డి గారు చిన్న గ్రామంలో సంపన్న కుటుంబంలో పుట్టి ఆయన ఎన్నో పదవులను చేపట్టారు. రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా,

ముఖ్యమంత్రిగా, గవర్నరుగా పార్లమెంటు సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా పదవులను అనుభవించారు వారు పదవీ బాధ్యతలు స్వీకరించడమే కాకుండా ఆనాడు స్వతంత్ర పోరాటంలో 6 సార్లు జైలుకు వెళ్లారు. సుమారు 3 సంవత్సరాలు జైలులో ఆయన జీవితాన్ని గడపడం జరిగింది. అలాంటి పెద్దలు ఈ రోజు లేకపోవడం ఈ రాష్ట్రానికి, దేశానికి ఎంతో తీరని లోటు. వారు చిన్న వయసులో రాజగోపాలాచారి మంత్రివర్గంలో 1937లో మంత్రిగా పనిచేశారు 1955-56లో మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు 1958 నుంచి 63 వరకు నెహ్రూ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేయడం జరిగింది 1967 నుంచి 72 వరకు యు పి గవర్నరరుగా, 1948 నుంచి 86 మధ్య కాలంలో తెలుగుభాష సమితి అధ్యక్షులుగా పని చేశారు 1963 నుంచి 68 వరకూ కేంద్ర సాహిత్య అకాడమీకి కార్యవర్గ సభ్యులుగా, 1968 నుంచి 1971 వరకూ జ్ఞానపీఠ్ అవార్డు కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు 1989లో ప్రతిష్టాత్మకమైన రాజ్యలక్ష్మీ ఫౌండేషన్ పురస్కారాన్ని వారు అందుకున్నారు ప్రముఖ స్వతంత్ర పోరాట యోధులు, కవిగా, రచయితగా సుప్రసిద్ధులు కళాభిమాని, రాష్ట్రానికి, దేశానికి ఎన్నో సేవలు చేసిన బెజవాడ గోపాలరెడ్డి గారు లేకపోవడం తీరని లోటు. ఈ సందర్భంగావారి మరణం పట్ల సంతాపాన్ని తెలియజేస్తున్నాను వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను

9.40 ఉ॥ శ్రీ ఎన్. హరికృష్ణ (హిందూపూర్) :- అధ్యక్షా, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారి మరణం పట్ల ముఖ్యమంత్రి గారి తరుపున అశోక్‌గజపతి రాజు గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను ముఖ్యంగా వారి మరణం ఆంధ్ర రాష్ట్రానికే కాదు యావత్ భారతదేశానికే తీరని లోటుగా నేను తెలియజేస్తున్నాను ముఖ్యంగా నాకు వారితో అంత పెద్ద పరిచయం లేదు. అయినా నాకు తెలిసినవి కొన్ని చెబుతాను ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అలాగే ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్‌గా, స్వాతంత్ర సమరయోధుడుగా వారు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగారు వారు పదవులను కోరలేదు కానీ పదవులే వెళ్లి వారిని వరించడం జరిగింది ఆ పదవులకు వారు వన్నె తెచ్చారు నేను ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్‌గా వున్నప్పుడు నెల్లూరు జిల్లా వెళ్లడం జరిగింది. అప్పుడు నేను వారి దగ్గరకు వెళ్లడం జరిగింది వెడుతూ, వెడుతూ పెద్ద వారి దగ్గరకు వెళ్లేటప్పుడు ఏదయినా పండో, ఫలమో, పుష్పమో తీసుకువెళ్లాలి అలాగే నేను వారి దగ్గరకు పళ్లు తీసుకొని వెళ్లాను ఇవన్నీ ఎందుకు తెలియజేస్తున్నానంటే ముఖ్యంగా ఆయన చిన్న వారిని కూడా ఎంతో గౌరవిస్తారనే సంఘటన నాకు జరిగింది. నేను ఆయనను కలిసి తిరిగి వెళ్లి వస్తాను అన్నప్పుడు వారు నేను తీసుకువెళ్లిన ఆ ఆపిల్ పళ్లను తిరిగి నాకు ఇచ్చారు అప్పుడు ఏమి చమత్కరించారంటే 'మనం గంగానదికి వెళ్ళి తర్పణం వదులుతూ, గంగా మాయికా పానీ గంగాకు అర్పిత్ కర్ రహాహు' అలాగే నువ్వు తీసుకువచ్చిన పళ్లను నేను నీకే యిస్తాన్నాను నాయనా అని చెప్పారు అలాగే ఇంటిలో వుండే ఒక కండువా తీసుకువచ్చి వారు నాకు కప్పి నాయినా నువ్వు విజయంగా వుండాలని చెప్పి బయట వరకు వచ్చి సాగనంపారు. అప్పుడు నేను అన్నాను. మీరు మహోన్నతమైన వ్యక్తులు, వయస్సులో పెద్దవారు, మీరు బయటకురావడం ఏమిటి, నేను చాలా చిన్న వాడిని అని చెప్పడం జరిగింది అలాగే అక్కడున్న కాసేపు స్వర్గీయ నందమూరి తారకరామారావు గురించి కూడా వారు మాట్లాడుతూ నాయనా, నువ్వు అంతటి వ్యక్తివి కావాలని అన్నారు వారి దగ్గర నుంచి ఆశీస్సులు తీసుకోవడం నా

పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరపున తెలియజేస్తూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :- అధ్యక్షా, బెజవాడ గోపాలరెడ్డి గారి మరణ వార్త వినగానే నాకు చాలా షాక్ తగిలింది గోపాలరెడ్డిగారు దేశ భక్తుడు అలీపూర్ క్యాంప్ జైలులో నేను విద్యార్థిగా ఆయనతో బాటు ఆరు మాసాలు వుండడం జరిగింది ఆ రోజులలో గోపాలరెడ్డిగారు జైలులో వున్న విద్యార్థులు అందరికి కూడా రాజకీయ తరగతులు చెప్పేవారు ఆయన ఆ రకంగా కూడా మాకు టీచర్‌గా వ్యవహరించారు ముఖ్యంగా గోపాలరెడ్డి గారు భారతదేశం లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి పదవులు మినహాయించి, అన్ని పదవులను అలంకరించిన వ్యక్తి అలాగే మచ్చలేని రాజకీయవేత్త వారు కాంగ్రెస్ పార్టీ వారు అయినా వారి దగ్గర నుంచి నేర్చుకోవలసిన విషయాలు, నీతి విషయాలు కానీ, నిజాయితీ విషయాలు కానీ, ప్రజల ఎడల ప్రగాఢమైన సేవాతత్పర విషయంలో కానీ కాంగ్రెస్ పార్టీ వారే కాదు అందరం కూడా నేర్చుకోవాలి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వారు ప్రధానంగా నేర్చుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- సలహాలు ఇస్తున్నారు. సంతాప సభలో కూడా రాజకీయాలేనా

శ్రీ వంకా సత్యనారాయణ :- సలహా చెప్పడానికి అర్హత వున్న వాళ్లలో నేను ఒకడినని భావిస్తున్నాను. ఆయన గొప్ప, గొప్ప మాటలు జీవితంలో వాడేవారు ఒకానొక సందర్భంలో 1955వ సంవత్సరం ఎన్నికల్లో మేము ఓడిపోయాం. కాంగ్రెస్ పార్టీ గెలిచింది ఆ సందర్భంలో 101 ఓట్ల తేడాతోటి అమ్మన్న రాజాగారు అత్తిలి నియోజకవర్గం నుంచి గెలవడం జరిగింది. ఆమెమీద ఎన్నికల పిటీషన్ పెట్టాము. ఎస్.ఆర్.రాటలే గారు ఓడిపోతే సాక్ష్యం చెప్పడానికి తమకు డైరెక్ట్‌గా ఆయన వచ్చారు. అలాగే అల్లూరి సత్యనారాయణ రాజుగారు నేను క్రాస్ ఎగ్జామిన్ చేయించాము. ఆయన నన్ను పిలిచి వంకా, మీ జిల్లా నుంచి ఒక మహిళ ఎన్నిక అయితే ఈ రకంగా ఎలక్షన్ పెటీషన్ పెట్టి ఆవిడను తిప్పలు పెట్టడమే గాకుండా, మంత్రిగా తమరు ఇలా రావచ్చా అని అడిగించారు, ఇది న్యాయమేనా అన్నారు. ఆ సందర్భంగా నేను మనవి చేసేది ఏమిటంటే అమ్మన్న రాజాగారు గురించి తమరు ప్రయాన పడి అక్కడ నుంచి ఎందుకు వచ్చారు, ఆవిడ ఎలాగు గెలిచింది గదా అన్నాము. ఆయన సంభాషణలో మంచి వక్త. అలాగే రాజకీయ జీవితం కూడా రాజగోపాలాచారి మంత్రివర్గంలో మంత్రిగా వారు వున్నప్పుడు పెనుగొండ జె.కె.ఎం. స్కూలుకు వారు వచ్చిన సందర్భంలో మేము సమ్మె చేశాము. సమ్మె చేసి జాతీయ జెండా పెనుగొండలో ఎగురువేశాము. సమ్మెచేసినందుకు సమ్మెకు నాయకుడు ఎవరని కబురు చేశారు. అప్పుడు నేను వెళ్లాను అందుచేత బెజవాడ గోపాలరెడ్డి గారితో జైలులోనే గాకుండా, రాజకీయంగా గాకుండా బయట కూడా పరిచయం వుండేది. అలాంటి వ్యక్తి మరణం నిజంగా మన దేశానికి తీరని లోటు. కొంతమంది వ్యక్తులు మరణించినా బ్రతికే వుంటారు. అలాంటి వారిలో గోపాలరెడ్డిగారు ఒకరు. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) :- అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి తరుపున అశోక గజపతిరాజు గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరుపున బలపరుస్తున్నాను బెజవాడ గోపాలరెడ్డి గారు ఒక వున్నత స్థానానికి ఎదిగిన రాజకీయ దురంధరుడు అతనిని ఈనాడు మనం కోల్పవడం మన ఆంధ్రరాష్ట్రానికే కాదు, జాతికే తీరని నష్టం వాటిల్లింది వీరు 11 భాషలలో అనర్గళంగా మాట్లాడడమే గాకుండా కొన్ని భాషలను తెలుగులో అనువాదం చేసిన ఘటికుడు ఆనాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ యొక్క శాంతినికేతన్ స్కూల్‌లో చదువుకున్న విద్యార్థి ఆ విద్యార్థి దశ ఒకసారి తమ దృష్టికి తీసుకువస్తున్నాను నేను 1962వ సంవత్సరంలో వున్నత విద్య అభ్యసించేటప్పుడు కేంద్ర సమాచార శాఖామంత్రిగా వారు ఇక్కడ రవీంద్ర భారతిలో ఒక ప్రోగ్రాంకు రావడం జరిగింది ఆనాడు ఆల్ ఇండియా రేడియోలో వున్నత స్థానంలో వున్న మునిమాణిక్యంగారు క్లాస్ రూమ్ నాటికను ఆయనే స్వయంగా రచించి, ఆనాటి సమాచారశాఖామాత్యులు ఎదుట ప్రదర్శించాలని, ఆ నాటికలో నేను ఒక విద్యార్థి పోర్షన్‌ను తీసుకోవడం జరిగింది కేంద్ర సమాచార శాఖ మంత్రిగా వుంటూ ఆ కార్యక్రమం జరిగిన రెండు, మూడు గంటలు అతను సాహిత్యాన్ని ఏ రకంగా ఆరాధించేవారనేది నేను ఈనాడు గుర్తు చేస్తున్నాను అంత చిన్నతనంలోనే నేను, వారి మంత్రిగా మాట్లాడిన విషయాలను ఈ రోజు వరకు కూడా మరువలేకుండా వున్నాను ఆనాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌జీ అడుగుజాడల్లో పెరగడానికి అతను ప్రయత్నం చేశారు సాహిత్యాన్ని అతను ప్రోత్సహించి ఏరకంగా అన్నిభాషలలో కూడ మన సంస్కృతిని తీర్చిదిద్దాలని ఆనాడు సమాచార 9 50 ఉ॥ శాఖమంత్రిగా అతను చేసిన సేవలను ఈ రోజుకు కూడా మరువలేకపోతున్నాము ఆయనే స్వయంగా 70 సంవత్సరాల తరువాత కళావాహిని, సాగరసమీరాలు, సౌరభనీరాజనాలు అందించడం జరిగింది వారు గొప్ప వ్యక్తి, సాహిత్యపరంగా సేవ చేశారు 1920లో మన రాష్ట్ర భాష అయినా హిందీ నేర్చుకున్నారు కేవలం హిందీయే కాదు ఇంగ్లీషు, ఉర్దూ కన్నడం, తమిళం, గుజరాతీ, ఒరియా, అస్సామి తదితర భాషలు వారు అధ్యయనం చేసారు ఈ విశ్వకవి శాంతినికేతనం ద్వారా ఈ విధంగా అన్నింటిని అందించారు మన మాజీ ప్రధానమంత్రి పి వి నరసింహారావు తరువాత అతనితో సమానంగా సాహిత్యంలో ఉన్న వ్యక్తి బెజవాడ గోపాలరెడ్డి గారు ఒక్కరే వారు నిష్కళంకులు, నీతినిజాయితీ కలిగిన ఒక రాజకీయ నాయకుడు నైతిక విలువలను ఆరాధించిన మహోన్నత వ్యక్తి కలుషితమయిన రాజకీయాలలో ఆరకంగా నీతినిజాయితీగా జీవితాన్ని ఆ విధంగా అంకితం చేసిన వ్యక్తులు అరుదుగా ఉంటారు. అటువంటి గొప్ప వ్యక్తి నెల్లూరులో ఒకసామాన్య గ్రామంలో జన్మించారు అటువంటి వ్యక్తి ఈరోజు మనకు లేకపోవవడం దురదృష్టం ఎప్పుడూ రాజకీయాల్లో మురాతత్వాన్ని, స్వార్థానికి ఉపయోగించుకున్న వ్యక్తిగా ఆయన జీవితం ద్వారా మనకు కనిపించదు. ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, మన ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యంమంత్రిగా చేశారు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత సంజీవరెడ్డి గారు వీరికన్నా చిన్నవారయినా ముఖ్యమంత్రిగా పోటీపడినా దానిని స్వీకరించిన వ్యక్తి అటువంటి మహానుభావుడు ఆయన ఎవరితోనూ పోటీపడని వ్యక్తిగా మనం గుర్తించవచ్చు ఆయన ముఖ్యమంత్రిగా మన ఆంధ్రప్రదేశ్‌కి కాలేకపోవడం అనేది అతను ఎంత స్వభావుడో, ఎంత క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అనేది అర్థం అవుతుంది ఆయన 1967 నుండి 1972 వరకూ ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నప్పుడు శ్రీమతి

ఇందిరాగాంధీ గవర్నర్ పదవిని పొడిగిస్తానని చెప్పినప్పుడు అతను నా వయస్సు 60 సంవత్సరాలు అవుతోంది, కాబట్టి నేను మళ్లీ పదవిని అలంకరించడం మంచిది కాదని సన్యాసం పుచ్చుకున్నారు కామరాజుగారి సమయంలో క్యాబినెట్ నుండి తొలగిన ఘనుడు ఈ విధంగా పదవులను ఆశించిన వ్యక్తి కాదు నిస్వార్థపరుడు ప్రజలభావాల పట్ల అంకితం కలిగిన వ్యక్తి ముఖ్యంగా సాహిత్యానికి ఎంతో సేవ చేసిన గొప్ప కవి వారు చూపిన బాటలో నడవడానికి ప్రయత్నం చేస్తూ ఆ నైతిక విలువలను మనం నేర్చుకోవాలని చెబుతూ, నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి తరుపున గౌరవనీయులు అశోకగజపతి రాజుగారు ప్రవేశట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి మృతి పట్ల వారి కుటుంబానికి కలిగిన ఇబ్బందికి, మన రాష్ట్రంలో ఒక మంచి మహోన్నత వ్యక్తిని కోల్పోయిన సందర్భంలో వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాను ముఖ్యంగా ఆయన నిర్వహించని పదవి లేదు గవర్నర్, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రిగా పని చేశారు. అన్నిటికన్నా సాహిత్యంలో వారి ప్రభావం ఎక్కువగా ఉంది సాహిత్యంలో వారు చేసిన కృషి స్వయంగా మాకు తెలియదు కాని చూచింది, విన్నది, చెప్పింది, పత్రికలలో వచ్చింది, అనుభవజ్ఞుల ద్వారా తెలుసుకొన్న విషయాలను బట్టి తెలుస్తోంది రాజకీయాలలో స్వచ్ఛత ఉంటుందనీ, నీతి నిజాయితీ ఉన్న వ్యక్తులు ఉంటారనే దానికి బెజవాడ గోపాలరెడ్డి గారిని చెప్పుకోవచ్చు వారు ఈనాడు రాజకీయాలలోకి వస్తున్న యువతరానికి ఆదర్శంగా ఉంటారు వారి ఆలోచనా విధానాలు, వారు చూపిన బాట, వారు అనుసరించిన నీతి నిజాయితీ ఈ విధానాలన్నీ ఈనాటి యువతరం ఆదర్శంగా తీసుకొని రాజకీయాలలో పని చేసిన రోజే నిజంగా వారికి నివాళులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట) :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి తరుపున ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను గోపాలరెడ్డి గారు ఒకప్రత్యేకమయిన గుణాలు కలిగిన వ్యక్తి. ఆయనలో There is a rare combination of poitics and aesthetic sense This is very rare in politics జనరల్‌గా రాజకీయాలు డ్రై అండ్ డ్రాగ్‌గా ఉంటాయి వారు రాజకీయ నాయకుడిగా ఉంటూ ఈస్థెటిక్ సెన్స్ ఉన్నవారు సాహత్యపరంగా వారు ఎన్నో పుస్తకాలు వ్రాయడం, కళాదృక్పథంతో జీవితాన్ని చూసిన విధానమనేది చాలా అరుదు అటువంటి లక్షణాలు కలిగిన వ్యక్తివారు రాజకీయాలలో ఉంటూ,నీతి నిజాయితీ కలిగిన రాజకీయ వ్యక్తి వారు అలా ఉండేవారు చాలా అరుదు రెండవది ఆయన చాలా భాషలలో ప్రావీణ్యం కలవారు వారు ఒకసారి గాంధీభవన్‌కి వచ్చారు స్వరాజ్య పోరాటంలో జైలుకు వెళ్లిన వ్యక్తి, ఎన్నో త్యాగాలు చేసిన వ్యక్తి భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఉందని వారు ఆనాడు అన్నారు ఆగస్టు 15 ఇంకో 5 నెలలుంది దురదృష్టవశాత్తు ఆయన చనిపోయారు. వారి చివరి కోరిక తీరకుండానే మరణించారు వారి గుణగణాలకుగాను ప్రభుత్వం తరుపున ఏదయినా మెమోరియల్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి ఇంద్రారెడ్డి (చేవెళ్ల) :- అధ్యక్షా, బెజవాడ గోపాలరెడ్డి గారి మరణం పట్ల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి ఎన్ టి ఆర్ తెలుగుదేశం పార్టీ బలపరుస్తోంది

నిన్నటిరోజున మనమంతా ఒక ప్రముఖ జాతీయవాదిని, లౌకికవాదిని, ప్రజాస్వామ్యం కోసం పోరాడిన మహానాయకుడిని కోల్పోయాము నేను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామారావు గారితో బాటు రెండుసార్లు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే సందర్భంలో ఆ కార్యక్రమంలో వారితో పాటు పాలుపంచుకున్నాను. వారి ఔన్నత్యం, వ్యక్తిత్వం, పరిపూర్ణతను, జీవన విధానాన్ని, నడచిన మార్గాలను చూసినట్లయితే ఒక మహోన్నత విలువలు కలిగిన జీవితాన్ని సాధించిన వ్యక్తిగా వారిని పరిగణించవలసిన అవసరం ఉంటుంది వారురాజకీయ నాయకులే కాకుండా కళాత్మకరంగంలో అంటే తెలుగు సాహిత్యరంగంలో తెలుగుజాతికి తెలగుభాషకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిన మహానాయకుడిగా వారిని మనమంతా భావించాలి. బెజవాడ గోపాలరెడ్డి గార్ని శాశ్వతంగా తెలుగు ప్రజలు మరవకుండా ఉండే విధంగా వారు జన్మించిన నెల్లూరు జిల్లా కేంద్రంలో ఒక కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనీ, అదే విధంగా హైదరాబాదు నగరంలో కూడా ఒక ప్రముఖ కూడలిలో కూడా వారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఎన్.టి ఆర్. తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వానికి సూచిస్తుంది. అంతేకాకుండా వారు తెలుగు, తమిళం అనేక భాషలలో ప్రావీణ్యము కలిగిన వ్యక్తి. మొన్ననే శాసనసభలో ద్రవిడ విశ్వవిద్యాలయం బిల్లును ప్రవేశపెట్టి ఆ తీర్మానం ఆమోదించడం జరిగింది ఆ విశ్వవిద్యాలయానికి బెజవాడ గోపాలరెడ్డి ద్రవిడ విశ్వవిద్యాలయంగా నామకరణం చేస్తే బాగుంటుందని ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ సూచిస్తోంది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, తమరు నాకు ఇచ్చిన ఈ అవకాశానికి గాను ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

10 00 ఉ॥ శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, పెద్దలు బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్నటి నుంచి లేరన్న విషయం జ్ఞాపకం వచ్చినప్పుడు అయన యొక్క మంచితనం గాని, సందేశం గాని భావితరాల వారికి ఇక మీదట అందదు అనే బాధ కలుగుతున్నది అయన 90 సంవత్సరాల పాటు జీవించి పరిపూర్ణమైన జీవితాన్ని గడిపారు. ఆయన ఆంధ్రదేశానికి, భారతదేశానికి ఎనలేని సేవ చేశారు. ఆయన 60 సంవత్సరాల వయస్సులోనే రాజకీయాల నుండి రిటైర్ అయినప్పటికీ, రాష్ట్రానికి చెందిన అనేక సమస్యల పరిష్కారంలో ఎన్నో సలహాలు అందించారు. రచయితగా, కవిగా అనేక విషయాల్లో ఆయన మనకు మార్గదర్శకులయ్యారు. మనం ఇప్పుడు చూస్తున్నాం, లాస్ట్ వరకు పదవులు అనుభవించాలనే ఆరాటపడుతున్న ఈ రోజుల్లో, ఒక స్టేజ్ వచ్చిన తరువాత మనం తప్పుకొని, యువతకు ప్రాధాన్యం ఇవ్వాలనే దృష్టితో యువకులకు ప్రాధాన్యం ఇచ్చారు. వారి లేని లోటు ఈ రాష్ట్రానికి, దేశానికి తీరని లోటు.

గౌరవ ముఖ్యమంత్రి గారి తరుపున అశోకగజపతి రాజుగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తూ, బెజవాడ గోపాలరెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

**Sri K. Vidyadhara Rao :-** Sir, I extent my whole-hearted support to the condolence Motion moved by Sri P Ashoka Gajapathi Raju, on behalf of the Hon'bel Chief Minister, in memory of Late Sri Bejawada Gopala Reddy

Sir, with the death of Sri Bejawada Gopala Reddy, not only the State of Andhra Pradesh but the Country as a whole lost a Great son, a Freedon Fighter and a man of Moral and Ethical values Sir, at a time when the moral and ethical values are deteriorating at a rapid pace, the present day Politician has to keep in mind the life of Sri Bejawada Gopala Reddy, which speaks volumes of Self-lessness and full of moral and ethical values Sir, it would no doubt, be a shining example for every politician.

Sir, saying a couple of words on the demise of Sri Bejawada Gopala Reddy Garu, is not sufficient A time has come when we, Indian politicians, have to once again gain confidence of the Society to rebuild this Great Naiton. Sir, Sri Bejawada Gopala Reddy Garu was not only a Freedom Fighter, but also a statesman and a surporise mixture of politics with Art and Poetry. He came from a common rural background but had risen to the dizzy heights of Indian Politics He even sacrificed his political power for the sake of youth, which I am sure is very rare in Indian Poitics.

Sir, I once again appeal to every Indian Politician, especially, politicians from Andhra pradesh to take a lee-note from the political career of Late Sri Bejawada Gopala Reddy Garu and put the same into practice, which I am sure, will once again rekindle the hope in our political atmosphere

Sir, I will pray the Almighty that his sould may rest in peace and I also expresses my deep condolence to his family members

Thanking You Sir,

శ్రీ బి గోపాలకృష్ణరెడ్డి (శ్రీకాళహస్తి) :- అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు నాకు మా ఫాదర్, ఫాదర్-ఇన్-లా తరుపున పర్సనల్‌గా పరిచయం ఉంది ఆయన అనేక పర్యాయాలు మా గ్రామానికి రావడం మేము అక్కడకు వెళ్లడం జరిగింది వారి గురించి అందరూ చెప్పిన దానిని రిపీట్ చేయకుండా, కొన్ని విషయాలు చెప్పదలుచుకొన్నాను జన్మభూమి కార్యక్రమం చేపట్టిన తరువాత, ఆయన పబ్లిక్‌తో మాట్లాడుతూ, జన్మభూమి కార్యక్రమం టేకప్ చేయడం చాల మంచి పని అని ఆయన అభినందించడం జరిగింది. అదే విధంగా ఏదో ఉపన్యాసాలకు, హరికథలకు పరిమితమైన నైతిక విలువలు కాకుండా వారు నైతిక విలువలను పాటించేవారు ఈ రోజు చాలా మంది మాట్లాడుతూ చెప్పారు. ఆయన సంపన్న రైతు కటుంబం నుండి వచ్చాడని. కాని ఏ రైతు కూడా సంపన్నుడు కాడు. గోపాలరెడ్డి గారు కూడా మామూలు రైతు కుటుంబం నుండి వచ్చిన వాడే.ఆయన ఏ పదవి నుండి దిగిపోయినా, తిరిగి తన గ్రామంలోనే నివాసం ఏర్పరచుకొనేవాడు

ఈ రోజు కూడ ఆయన అంత్యక్రియలు ఆయన స్వగ్రామంలోనే జరుగుతున్నాయి ఈ రోజుల్లో చాలా మంది పల్లెటూర్ల నుండి వెళ్లి, తిరిగి ఆ పల్లెటూర్ల వైపు చూడటం లేదు కాని ఆ పద్ధతిలో కాకుండా, ఆయన తన స్వగ్రామానికి తిరిగి వచ్చేవాడు.

ఆయన మీద ఒకటే ఒక కంప్లయింట్ ఉండేది ఆయన తన విలేజ్ అయిన బుచ్చిరెడ్డి పాలెం నెల్లూరు నుండి దగ్గరగా ఉన్న ఊరు అది, గ్రామానికి సిమెంట్ రోడ్లు వేయించుకొన్నాడని కామెంట్ అప్పట్లో వచ్చింది

నేను స్కూల్‌లో చదువుతన్న రోజుల్లో టీచర్స్, స్టూడెంట్స్ నన్ను కూడ బెజవాడ గోపాలరెడ్డిగానే పిలిచేవారు ఎందుకంటే ఆయన పేరులోని ఇనీషియల్స్ నా పేరులోని ఇనీషియల్స్ ఒకటే కావడంతో ఆయన్ని ఈ విధంగా గుర్తు చేసుకొనేవారు ఈ రోజున ఆయన్ని ప్రేయిజ్ చేస్తూ, అందరూ సభ్యులు మాట్లాడటం ముదావహం. అదే విధంగా ముఖ్యమంత్రి గారు కూడా ఆయన గ్రామానికి నేరుగా పోయి సానుభూతి ప్రకటించడం ముదావహం ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించడం కూడా ముదావహంగా భావిస్తున్నాను అదే విధంగా సాంబయ్య గారు, మిగతా సభ్యులు చెప్పినట్లుగా బెజవాడు గోపాలరెడ్డి గారిని గుర్తు పెట్టుకొనే విధంగా ద్రవిడ యూనివర్సిటీకి గాని, తెలుగు యూనివర్సిటీకి గాని ఆయన పేరు పెట్టే విధంగా రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేయాలని సలహా ఇస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి తరపున ఆర్థిక శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు అయిన అశోక్‌గజపతి రాజుగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను వారు రాష్ట్రానికే కాకుండా, దేశానికి కూడా ఎనలేని సేవచేశారు.

ఇటీవల ఆయన జన్మదినోత్సవం సందర్భంగా గాంధీభవన్‌లోని ప్రకాశం హాల్‌లో ఆయనకు సన్మానం చేసినప్పుడు, నియోజకవర్గ శాసనసభ్యుడిగా నేను ఆ కార్యక్రమంలో వారితో మాట్లాడే అవకాశం, ఆయన ఉపన్యాసం వినే అవకాశం కల్గింది ఆ సందర్భంలో వారు ఒక మాట చెప్పడం జరిగింది "నాకు ఇంకా బ్రతకాలనే ఆశ లేదు కాని రాబోయే 50వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని చూసిన తరువాత చనిపోవాలని నేను ఆ భగవంతుణ్ణి కోరు కొంటున్నాను" అని చెప్పడం జరిగింది

ఆయన చిన్నతనంలోనే యంగెస్ట్ క్యాబినెట్ మినిస్టర్‌గా పదవిని అలంకరించారు

నెల్లూరులోని టౌన్‌హాల్‌లో జరుగుతన్న ఒక కార్యక్రమానికి హాజరయినపుడు, ఫ్రాక్చర్ అయి, అపోలో హాస్పిటల్‌లో అడ్మిట్ అయి, పూర్తిగా క్యూర్ అయిన తరువాత డిశ్చార్జ్ అయినా తరువాత, భోజనం కూడ చేసిన తరువాత వారు చనిపోవడం జరిగింది ముఖ్యమంత్రి
10.10 ఉ॥ గారు రాష్ట్రంలో ఒక కొత్త విధానం ఏర్పాటు చేశారు కాబట్టి, తమ ద్వారా నేను కోరేదేమిటంటే, మాజీ ముఖ్యమంత్రులకు మెమోరియల్స్ ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి, బెజవాడ గోపాలరెడ్డి గారికి ఒక మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, రాబోయే తరాల వారికి వారి సేవలను, నిస్వార్థ చరిత్రను తెలిపే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను Sir

character alway counts వక్కలందరూ వారి సేవలను కొనియాడారు వారి సేవలకు గుర్తింపుగా మెమోరియల్ ఏర్పాటు చెయాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలుపుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నర్సైకల్) : అధ్యక్షా బెజవాడ గోపాలరెడ్డి గారి మృతికి సంతాపం తెలియజేస్తూ గౌ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, ముఖ్యంగా గోపాలరెడ్డి గారు తరోజులలో పదవి కొరకు ప్రాంతీయతత్వాన్ని, కులతత్వాన్ని, మతతత్వాన్ని చేసి, సమాజాన్ని నష్టపరచి, పదవి వస్తే చాలనే విధంగా చెయకుండా, పదవులే వారిని వరించాయి తప్ప తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి యితరులకు ఆదర్శవంతంగా స్ఫూర్తిగా నిలిచారు మే 1956-57లో జైలులో వున్నప్పుడు వారు హోం మినిస్టర్‌గా జైలును సందర్శించినపుడు అక్కడి అక్రమాలను చెబితే, వార్తాపత్రికలు రాక పం లేదని చెబితే, అక్కడికక్కడే ఆర్డర్సు యిచ్చి అమలు కొరకు ఆదేశాలు యిచ్చారు

పుట్టిన ప్రతి వ్యక్తి మరణించక తప్పదు. వారు తమ జీవితకాలంలో వారు చేసిన సేవలు, చూపిన మార్గాలు భావితరాల వారికి స్ఫూర్తిదాయకంగా వుంటాయని భావిస్తూ వారి మరణానికి మా పార్టీ తరుపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- అధ్యక్షా, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అంతరించిపోవడం మన రాష్ట్రానికి, దేశానికే తీరని నష్టం కలిగింది అత్యంత ఉత్తమ శ్రేణికి చెందిన రాజనీతిజ్ఞుడిని కోల్పోయామన్న భావన కలుగుతోంది నిజానికి అత్యంత ఉత్తమశ్రేణికి చెందిన చాలా కొద్దిమంది స్టేట్స్‌మెన్‌లో వీరొకరు ఇంతకు ముందు వారిని గురించి పత్రికలలో చూసేవాడిని. 1957లో వారితో శాసనసభలో సహచరుడిగా, నేను ఎన్నికైనప్పుడు 5 సంవత్సరాలు కలసి పనిచేసే అదృష్టం కలిగింది. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలుగుపదాలకు కొన్నింటికి సారూప్యం కలిగిన ఉర్దూ పదాలను తెలుసుకోడానికి వారు, కళా వెంకట్రావు గారు వారుఛాంబరులోనన్ను కూర్చోబెట్టుకుని సంప్రదించేవారు. ఆ కారణంగా వారితో సాన్నిహిత్యం ఏర్పడింది. ఎప్పుడు వారిని కలిసినప్పటికీ చాలా చక్కని అభిమానంతో, ప్రేమతో వారు పలకరించేవారు. సంపూర్ణమైన దేశభక్తి, సంపూర్ణమైన విజ్ఞానం, బుద్ధి కుశలత, నీతిమంతమైన జీవితం, నిరాడంబర జీవితం - ఈ 5 గుణాలూ వున్న, పంచశీలాలు వున్న వ్యక్తులను ఉత్తమశ్రేణి స్టేట్స్‌మన్‌లుగా, అర్హత కలిగిన వారుగా నేను భావిస్తాను. నా జీవితంలో చూసిన అతి కొద్దిమంది పెద్దవారిలో, యిందులో ఏదో ఒకటి లోపించడం గమనించేవాడిని నా దృష్టిలో నా రాజకీయ జీవితంలో, నేను నిర్ణయించుకున్న కొద్దిమంది స్టేట్స్‌మెన్‌లలో బెజవాడు గోపాలరెడ్డి గారు అగ్రశ్రేణి స్టేట్స్‌మెన్‌గా భావిస్తాను వారు బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రేమమూర్తి పుట్టిన ప్రతివ్యక్తి మరణించడం జరుగుతుంది వారి గుణగుణాలు, రాజకీయరంగంలో వారు ప్రవేశపెట్టిన అడుగుజాడలు ఆదర్శంగా తీసుకుని, వారి ఆదర్శాలను పునరుజ్జీవింపచేయడం మన కర్తవ్యం వారి మృతిపట్ల సానుభూతిని, మా పార్టీ తరుపున కూడా తెలియచేశారు, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. యానాదిరెడ్డి (కావలి) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ మనవి చేసేది, గోపాలరెడ్డి గారు 9వ తేదీ తెల్లవారు ఝామున స్వర్గస్తులయ్యారు

వారు చిన్నతనంలోనే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు ఆయన చాలా నీతి నిజాయితీలు గల వ్యక్తి పదవులు వారిని వరించాయి గాని, వారెప్పుడూ పదవులను కోరలేదు వారు వస్తుతః రాజకీయ కుటుంబం నుంచి వచ్చారు వారి సోదరులు రామచంద్రారెడ్డి గారు పేరున్న వ్యక్తి వారికి వ్యతిరేకంగా గోపాలరెడ్డి గారు వేరే ఆశయాలతో పోరాడిన వ్యక్తి గవర్నరుగా, ముఖ్యమంత్రిగా, క్యాబినెట్ మంత్రిగా, డి.సి.సి ప్రెసిడెంటుగా, పి.సి.సి ప్రెసిడెంటుగా కాంగ్రెసు పార్టీకి, ప్రజలకు సేవ చేసిన వ్యక్తి ఆయన నిగర్వి, పదవులే వారిని వరించి వచ్చాయి మాజీ ముఖ్యమంత్రులు రామారావు గారు, సంజీవరెడ్డి గారు వంటి పెద్దవారు మృతి చెందినప్పుడు, మరల ఇప్పుడు గోపాలరెడ్డి గారు మృతి చెందినపుడు వారి ఆదర్శాలు గురించి చెబుతాము కాని, ఆచరించేవారు మాత్రం కనబడటం లేదు. ఆ విధంగా కాకుండా వారి ఆదర్శాలను ఆచరణలోకి తీసుకున్నప్పుడు వారి ఆత్మ శాంతి చెందుతుంది 1997 ఆగస్టు వరకు తాను బ్రతికి ఉండాలని చాలాసార్లు చెబుతూ ఉండేవారు కాని వారి కోరిక తీరకుండానే పోయారు గవర్నరు పదవి తరువాత పదవులు వస్తే వాటిని తిరస్కరించారు పెద్దా, చిన్నా ఎవరు వారి వద్దకు పోయినా ప్రేమతో మాట్లాడిన ప్రేమపాత్రుడు వారు నేను కూడా వారిని కలవడం జరిగింది ఎవరినీ కూడా వారు ఏకవచనంతో సంబోధించేవారు కారు మర్యాద ఇచ్చేవారు మా జిల్లాలో పెన్నా నది బ్రిడ్జికి వారి సహకారం పూర్తిగా ఉంది ఆయన గొప్ప సాహిత్యవేత్త,
10 20 కవికోవిదుడు, ఆయన ఆత్మకు ఈశ్వరుడు శాంతికలుగజేయాలనీ, వారి కుటుంబ
ఉ॥ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తమ ద్వారా తెలుపుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**Sri Basheeruddin Babu Khan** :- Hon'ble Speaker Sir, the Chief Minister has moved a resolution through Ashok Gajapathi Raju on the sad demise of a senior statesman and politician, Mr. Bezwada Gopal Reddy Mr Bezwada Gopal Reddy held highest offices in the land Whether as Minister or as Chief Minister or as Union Minister or as the Governor, he was amongst the rare breed of politician turned statesman who brought the great dignity and honour to the offices he held. Dr. Gopal Reddy had a very wholesome personality. He was a man of many parts, not a statesman and politician alone, but a man of great literary achievements, of a poet par excellence in his own right. Having had his roots in the rural areas and engrussed in politics he brought in his life literary activities and pursued them with relentless ease As a true scholar of Shantiniketan, the great linguist, who know so many languages, it was him that translated Tagore and Mohd Iqbal's poetry into Telugu and setup an organization to protect and develop the Telugu language He had many friends in the Hyderabad, particularly, among the Muslim community. He was constantly in touch with them. I have had occasions to meet him, until recently, in the house of the Allauddin family.

Whenever he came to Hyderabad he stayed with them and used to meet lots and hold Sammelans and Mushairaas with poets. He was greatly interested in keeping in touch with them and sharing their culture, their language and their very being. It was my fortune to have known him since my adulthood as he was very often present in my Father's house. Dr. Bezwada Gopal Reddy must be remembered as a man who had contributed so much for the development of our State. I think, we as politicians, and the Government of Andhra Pradesh must also create something to perpetuate his memory for a long time to come. I would join this House in supporting the resolution moved by the Chief Minister and also convey my condolences to the members of the bereaved family.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) :- అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రిగారి తరుపున ఆర్థికమంత్రి అశోకగజపతిరాజుగారు ప్రవేశపెట్టిన, ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, నాకంటే ముందు మాట్లాడిన అనేక మంది వక్తలు గోపాలరెడ్డిగారు స్వాతంత్ర్య సమరయోధుడుగా జాతీయ రాష్ట్ర రాజకీయాల్లో విస్మృతమైన పాత్రవహించిన వ్యక్తిగా, సాహిత్యవేత్తగా సాహిత్యపరులకు స్పందన కలిగించిన వ్యక్తిగా ఆయన గురించి చెప్పిన తరువాత నేను ఒక విషయం తెలియచేయాలని అనుకొంటున్నాను. ప్రజాస్వామ్యం వ్యక్తిగత స్వేచ్ఛ ఇస్తూ, చక్కని ప్రజాస్వామ్యం ప్రజలకు అందించాలని అనుకొన్న రాజకీయవేత్త, విస్మృతమైన లక్షణాలతో, క్రమశిక్షణ, శాక్రిఫైస్‌తో పదిమందికీ ఆదర్శప్రాయమయిన అర్థవంతమయిన జీవితాన్ని గడపాలనే వినూత్నభావాన్ని నాకంటే ముందుగా మాట్లాడిన వారు చెప్పారు. రాజకీయవేత్త కంటే, స్టేట్స్‌మెన్‌గా ఎక్కువ విధానాన్ని కలిగి వుండాలనే విధానాన్ని తెలియజేసి, దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం త్యాగం చేసి, యావత్‌దేశానికి ఆ కాన్సెప్ట్ అందించుదామనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్లిన వ్యక్తి, కాబట్టి మాలాంటి యువకులకు ఆదర్శప్రాయులు అని తెలియజేస్తున్నాను. సాహిత్యపరులు ఆనాడు పోరాటం చేయడానికి నామటకు నాకు అనిపిస్తుంది. ఆనాడు చదువుకొన్న వారిలో చాలావరకు ఈ స్వేచ్ఛ గురించి సాహిత్యపరంగా ఒకసందేశం అందించాలనే ఉద్దేశంతో ప్రేమ్‌చంద్‌గానీ గోపాలరెడ్డిగారు కానీ వ్యక్తిగత స్వేచ్ఛతో ముందుకు పోవాలనే విధానంతో చెప్పిన కధలు, సాహిత్యవరమయిన విధానంతో ఆలోచన చేసినప్పుడు, ప్రజాస్వామ్యంలో అన్నింటికంటే మించింది వ్యక్తిగత స్వేచ్ఛ కాబట్టి చాచాగారు అనేక సందర్భాలలో అన్నారు. టెరిటోరియల్ టైప్ గవర్నమెంట్‌గానీ, టొటాలిటేరియన్ గురించి వ్యక్తిగత స్వేచ్ఛ ఇవ్వటమే కాబట్టి, ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత స్వేచ్ఛను యావత్ ప్రపంచం హర్షిస్తుంది కాబట్టి అటువంటి విధానం కోసం, అర్థవంతమయిన జీవితం కోసం మాటలకు పరిమితం కాకుండా ఆదర్శవంతమయిన స్ఫూర్తితో నిలిచి ముందుకుపోతూ, నలుందు తరాలకు మంచి సందేశాన్ని తన జీవితం ద్వారా ఇచ్చిన డా. బెజవాడ గోపాలరెడ్డి గారి కుటుంబానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారు వ్యక్తిగతంగా మంచి పనులు చేశారు కాబట్టి వారి ఆత్మ చాలా ఆనందంగా వుంటుంది, భగవంతుడు వారిని చాలా ఆనందంగా వుంచుతాడు అని చెబుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు) :- అధ్యక్షా, ఈ శాసనసభలో గౌరవనీయులైన మంత్రులు, శాసనసభ్యులు కీ.శే. బెజవాడు గోపాలరెడ్డి గారి గురించి చాలా వివరంగా మాట్లాడారు తమ దృష్టికి ఒక విషయం తేవల్సిన అవసరం ఉందని అనుకొంటున్నాను ఈ తీర్మానం మూవ్ చేసినదాంట్లో ఇంగ్లీషులో ఉన్న తీర్మానానికి శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు గారు మూవ్ చేసినట్లు ఉంది. దురదృష్టం ఏమిటంటే, తెలుగులో ఈ తీర్మానం ఎవరు మూవ్ చేశారు అనేది ప్రస్తావించడం లేదు దీంట్లో సి వెంకటేశన్, స్పెషల్ సెక్రటరీ, లెజిస్లేచర్ అనీ, క్రింద కూడా సి వెంకటేశన్, స్పెషల్ సెక్రటరీ అని వుంది ఇటువంటి తప్పులు ఇక ముందు రాకుండా చూడాల్సిన అవసరం ఉంది ముందుగా తీర్మానం ప్రతిపాదించే

**Mr. Speaker** - This is the revised agenda issued by the Special Secretary

**Sri Gade Venkat Reddy** - We are not objectioning for that But so far as Telugu Language is concerned who moved this resolution? That is the point would like to bring it your notice ఏది ఏమియునా ఒక మాట మనవి చేయదలచుకొన్నాను ఆయన రాజకీయ జీవితం నిష్కళంకమయిందని అందరూ మనవి చేశారు 14 సంవత్సరాల చిన్నతనంలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, శాంతినికేతన్‌లో డిగ్రీ సంపాదించుకొని రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అనేకమయిన పదవులు నిర్వహించిన గొప్ప మహావ్యక్తి పేరు ప్రఖ్యాతులు గాంచిన వ్యక్తి డా బెజవాడ గోపాలరెడ్డిగారు అనడంలో ఎటువంటి సందేహం లేదు ఆయనలో ప్రత్యేకమయిన విశిష్టగుణాలు వున్నాయి వాటిగురించి ఒక చిన్న సన్నివేశం చెబుతాను

10.30 ఉ॥ 1955లో కమ్యూనిస్ట్ పార్టీ ఉధృతంగా వుంది ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది కమ్యూనిస్టు నాయకులందరూ ఆయన హోం మంత్రి, ముఖ్యమంత్రి అని బాగా చెప్పడం జరిగింది ఆ సందర్భంగా గౌతు లచ్చన్న గారు, ఆచార్య రంగా వంటి నాయకులతో కాంగ్రెస్ పార్టీ యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పడింది. ఒక ఐక్య ఫ్రంట్‌గా ఏర్పడి కమ్యూనిస్ట్ పార్టీని ఓడించాలనే పట్టుదలతో అందరూ కలిసికట్టుగా వుండి పోటీ చేయడం జరిగింది అనాడు కాంగ్రెస్ పార్టీ తక్కినపక్షాలూ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచాయి. ఎవరు ముఖ్యమంత్రి కావాలనే సమస్య వచ్చింది అప్పుడు ఎ.ఐ సి సి అధ్యక్షులుగా శ్రీ దేబర్‌గారు, పి సి సి. అధ్యక్షులుగా గోపాలరెడ్డి గారు ఉన్నారు

యునైటెడ్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చింది ఎవరు ముఖ్యమంత్రిగా వుండాలనే ఒక విధానపరమైన నిర్ణయం కాంగ్రెసు పార్టీ తీసుకోవడం జరిగింది పి సి సి అధ్యక్షులైన వారే ముఖ్యమంత్రిగా వుండాలనే సాంప్రదాయానికి అనాడు అంకురార్పణ జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. పోటీ జరిగింది బెజవాడ గోపాలకృష్ణ రెడ్డి గారికి యాంటీ ప్రొగ్రెసివ్ ముద్రపడిపోయింది సంజీవరెడ్డి గారికి ప్రొగ్రెసివ్ అనే ముద్ర పడిపోయింది సంజీవరెడ్డి గారు భూసంస్కరణల మీద నమ్మకం వున్నవ్యక్తి, విశాలాంధ్ర మీద నమ్మకం వున్న వ్యక్తి, ప్రొగ్రెసివ్

An asterisk before the name indicates confirmation by the member.

పోలీసుల మీద నమ్మకం వున్న వ్యక్తి నేను ఆనాడు బి ఏం చదువుకుంటున్నాను ఎ ఐ సి సి జనరల్ సెక్రటరీ శ్రీమన్నారాయణగారు వచ్చారు పోటీ జరిగింది కాంగ్రెసు పార్టీ ప్రజాస్వామ్యం మీద పరిపూర్ణమైన నమ్మకం కలిగిన పార్టీ

(నవ్వులు)

ఆనాడు పోటీ జరిగింది సంజీవరెడ్డిగారు మెజారిటీతో గెలిచారు. ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అయ్యారు ఈనాడు ఒకసారి ముఖ్యమంత్రి అయిన తరువాత వారితో పోటీచేయబడిన వ్యక్తి, ఎన్నికైనవారి మంత్రివర్గంలో చేరడం అనేది లేదు

ముఖ్యమంత్రిగా ఎన్నికైన తరువాత కొన్ని సాంప్రదాయాలు, ట్రెడిషన్లు వుంటాయి సంజీవరెడ్డి గారు తన మంత్రివర్గంలోకి రావలసిందిగా గోపాలరెడ్డిగారిని ఆహ్వానించారు బెజవాడ గోపాలరెడ్డి గారు ఉన్నతమైన వ్యక్తిత్వంతో, పెద్ద మనసుతో మంత్రివర్గంలోకి చేరారు. ఆయన రెవెన్యూ పోర్టుపోలియోతో కేంద్ర మంత్రి అయ్యారు. ఏమైనప్పటికీ కూడా ఆయన పరిపూర్ణ సహకారం ఇచ్చి, కాంగ్రెస్ పార్టీకి పేరుప్రతిష్టలు తీసుకొచ్చిన వ్యక్తి గోతులు తీసే స్వభావం ఉన్న వ్యక్తి కాదు. ఒక మంత్రిగా వుంటూ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా వ్యవహారాలు నడిపే విధానం కాదు ఆయనది అటువంటి పద్ధతి ఆయనకు సరిపోదు

ఆయనను కోల్పోవం ఆంధ్ర రాష్ట్రానికి తీరని లోటు వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను మెమోరియల్ కావాలని అందరూ మాట్లాడారు నేను కూడా మెమోరియల్ చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను ప్రభుత్వం స్పందించి నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయలపాడు) :- అధ్యక్షా, నిరాడంబరత్వం, ముక్కుకు సూటిగా మాట్లాడడం, ఆత్మసంయమనం, అసాధారణ జ్ఞాపకశక్తి వంటి లక్షణాలతో మూర్తీభవించిన వ్యక్తి, పరిపూర్ణమైన జీవితాన్ని గడిపి శాశ్వత నిద్రలోకి జారుకున్న మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నరు అయినా కీ.శె. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారి మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చెస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను

బెజవాడ గోపాలరెడ్డి గారి గురించి గౌరవ సభ్యులు అనేకమంది చెప్పినట్లుగా, ఆయన నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో జన్మించి 35 సంవత్సరాల వయస్సులోనే 6 సార్లు జైలుకి వెళ్లారు. ఆయన మరణించేంతవరకూ, అటు రాజకీయరంగంలోనే కాకుండా ఇటు బహుభాషా కోవిదుడుగా అనేక అవార్డులు అందుకున్న వ్యక్తి గోపాలరెడ్డిగారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన 11 రచనలను బెంగాలీ భాష నుంచి తెలుగులోకి అనువదించి అటు రాజకీయరంగంలోనే కాక ఇటు సాహితీ రంగంలోకూడా అనేక అవార్డులు అందుకున్న వ్యక్తి శ్రీ బెజవాడు గోపాలరెడ్డి గారు ఈనాడు గోపాలరెడ్డిగారు మనమధ్య లేకపోయినా, రాజకీయరంగంలో రాజకీయ నాయకులు ఇలా వుండాలి, ఇటువంటి నైతిక విలువలు ప్రతి రాజకీయవాది అనుసరించాలనే విధానాన్ని చాటి చెప్పిన వ్యక్తి ఆయన ఆయన జీవితం పరిపూర్ణమైన జీవితం ఆయన లేకపోయినా, ఆయన స్ఫూర్తితో, ఆయన చెప్పే

మాటలు, ఆయన అనుసరించే విధానం ముఖ్యంగా రాజకీయ నాయికులు తెలుసుకుంటే పరిపూర్ణమైన వ్యక్తిత్వంతో ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లగలుగుతారు

శ్రీ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ౦్యాన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ జి బుచ్చయ్యచౌదరి :- అధ్యక్షా, శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగారు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారి స్మృతిపై ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. పదవే ధ్యేయంగా, ధన సంపాదనే లక్ష్యంగా మారిన ప్రస్తుత రాజకీయాలలో, రాజకీయ నాయకులు తలదించుకునే విధంగా తన జీవితాన్ని ప్రజాసేవకు, నీతినియమాలలో 'వేల్యూ బేస్డ్ పాలిటిక్స్‌కు' అంకితం చేసిన మహామనిషి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు ఎందరికో ఆదర్శప్రాయంగా తన జీవితంలో అతిచిన్న వయసులోనే స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, వివాహమైన కొద్ది రోజులకే తన కార్యక్రమాన్ని విడవకుండా జైళ్లపాలై స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాయోధుడు బెజవాడ గోపాలరెడ్డిగారు ఎందరో పుడతారు, మరెందరో మరణిస్తారు కాని శాశ్వతంగా జీవించే వ్యక్తి గోపాలరెడ్డిగారు మావరకూ మాకు, వారి రాజకీయ జీవన విధానంలో. అప్పటికి మేము చిన్నవారమైనా, రాజమహేంద్రవరంతో గోపాలరెడ్డిగారికి సాహితీపరంగా ఎన్నో సంబంధాలున్నాయి నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాత మొట్టమొదటి సంవత్సరంలోనే వారుఒక సాహితీ సమావేశానికి రాజమహేంద్రవరంకు రావడంతో వారి పరిచయ భాగ్యం కలిగింది ఆ రోజులలో వారు చెబుతుండేవారు, రాష్ట్రంకోసం, పేద ప్రజానీకం కోసం కృషి చేసే అవకాశం మీకు వచ్చింది యువకులు, మీరు నీతిగా, నేతలుగా పాటుపడాలని వారు చెప్పడం జరిగింది అందరూ కూడా పదవుల కోసం చివరివరకూ
10 40 ఉ॥ పోరాడుతూ ఉంటారు కాని వీరి విషయంలో స్వచ్ఛందంగా పదవులు వరించినా కూడా కాదని రాజకీయాల నుండి నిష్క్రమించారు చివరకు సాహితీవేత్తగా సాహిత్యసేవ కోసం తన జీవితాన్ని వెచ్చించి బహుభాషా కోవిదుడుగా వారు చేసినకృషి మనమంతా మరచిపోలేనిది. స్వయంకృషితో ఎన్నో భాషలను నేర్చుకొని అన్ని భాషలలో సాహితీప్రయోక్తగా కొనసాగిన మహామనిషి. మంచి విలువలతో కూడుకున్న రాజకీయ నాయకుడు ఆయన ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా, కేంద్ర మంత్రిగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా రాష్ట్రానికి చేసినసేవలకు ప్రభుత్వం తప్పకుండా చేపట్టవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తూ, శోకతప్తులయిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ) :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి తరుపున ఆర్థిక శాఖామాత్యులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి స్మృతిపట్ల ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. డా బెజవాడ గోపాలరెడ్డి గారు భారతదేశంలో, భారత రాజకీయాలలో అతి ముఖ్యమయిన వ్యక్తిగా ముఖ్యంగా మాలాంటి యువతరానికి ఒక స్ఫూర్తిదాయకమయిన రీతిలో ఆలోచించదగిన వ్యక్తిగా వారున్నారు వారితో ఒక్కసారి విజయవాడ నగరంలో మేము నగరపాలక సంస్థలో బాధ్యత వహిస్తున్నప్పుడు వారిని ఆహ్వానించినప్పుడు, ఆ సందర్భంగా వారి యొక్క గుణగణాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం లభించింది. మనకు కొన్ని సామెతులున్నాయి 'ఓడలు బండ్లు

అవుతాయి, బంధ్ముల్లు ఓడలవుతాయి' ఆపద్ధతిలో అంటే సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో వారు హోమ్ మినిస్టర్‌గా ఉన్నారు అంతకుముందు గోపాలరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంజీవరెడ్డి గారు ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు ఆ విషయాలు ఎలా ఉన్నప్పటికీ, పదవులకు వన్నె తెచ్చే పద్ధతిలో వారి జీవితం ఉంది తప్ప మరొక విధంగా లేదు అటువంటి చరిత్ర గలిగిన వారిని మనం ఆదర్శంగాతీసుకోవాలి ఈ రోజు రాజకీయాలంటే, కలుషితమయిన పద్ధతిలో అసహ్యంచుకుంటున్న పరిస్థితిలో ఇటువంటి నీతివంతుల గుణగణాలను కొంతమేరకయినా ముందులకు తీసుకెళ్లవలసిన అవసరం ఉంది ప్రతి ఒక్కరూ ఈ విధంగా ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను 50వ భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొనాలనేది వారి చివరి కోర్కె ఆ ఆకాంక్ష తీరలేదు అందువల్ల భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ వేడుకల్లో వారి జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక శాశ్వతమయిన కార్యక్రమాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం అవసరమని మనవి చేస్తూ, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,

శ్రీ కె రామచంద్రరాజు (ఉండి) :- అధ్యక్షా, ముఖ్యమంత్రి తరుపున ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. పెద్దలు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బెజవాడ గోపాలరెడ్డిమరణం మన రాష్ట్రానికి, మన దేశానికి చాలా తీరని లోటు మా మేనమామ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు అయిన భూపతిరాజు సుబ్బతాతరాజు, గోపాలరెడ్డి గారు బాగా సన్నిహితులు నేను మా మేనమామతో వారి ఇంటికి నా చిన్నతనంలో నాలుగైదు పర్యాయాలు వెళ్లడం జరిగింది. వారు పెద్దవారిని ఏ విధంగా మర్యాదతో చూసేవారో, అదే విధంగా చిన్నవారిని చూసేవారు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ విధంగా ఈ రాజకీయాలలో విలువలను కాపాడుకోవాలనేది, మన స్వాతంత్ర్యాన్ని ఎలా నిలబెట్టుకోవాలనే దానికి మంచి సలహాలు ఇస్తూ ఉండేవారు. ఏదయినా చర్చ వచ్చినప్పుడు ఎవరయినా తప్పు చేశారంటే వారికి అది తెలియజేయాలి తప్ప వారు తప్పు చేశారని వారిని కోపగించుకోరాదని, రాజకీయాలలో అటువంటి తప్పు చేయరాదని చెప్పేవారు అటువంటి ఉన్నత విలువలు ఉన్న వ్యక్తి మనం వారిని ఆదర్శంగా తీసుకొని ఈ రాజకీయాలలో మనం ఏ విలువలను కాపాడుకోవాలని వచ్చామో అవి కాపాడుతూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరుతున్నాను వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుతూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతూ నాకు ఇచ్చిన సదవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ యం రంగారెడ్డి (మలకపేట) :- బెజవాడ గోపాలరెడ్డి గారి మృతి పట్ల ఈనాడు ముఖ్యమంత్రి గారి తరుపున ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా, మాజీ గవర్నర్‌గా, రాజకీయ విలువలు కోసం, ప్రజా సంక్షేమం కోసం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, భారత రాజకీయ దురంధురులు అయినా గోపాలరెడ్డి గారి మృతిపట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరుస్తూ, శోకతప్తులయిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, ఆ మహానాయకుడి పేరు ఈ రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునే విధంగా ఏదయినా, ఒక మంచి కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని తమ ద్వారా కోరుతూ, నాకు ఇచ్చిన

అవకాశానికి గాను ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

మిస్టర్ స్పీకర్ :- బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్యసమరయోధుడు, మేధావి, రాజనీతి దురంధరుడు, ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉత్తరప్రదేశ్ మాజి గవర్నరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆదివారం తెల్లవారు జామున మద్రాసులో కన్నుమూసారు వారి వయస్సు 91 సంవత్సరాలు, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు 1907లో ఆగస్టు 5వ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జన్మించారు పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు విద్యార్థి దశలోనే అటు రాజకీయాలవైపుకు యిటు సాహితీరంగానికి ఆకర్షితులయ్యారు పదేళ్ల ప్రాయంలోనే శ్రీ గోపాలరెడ్డి గారు తన తండ్రివెంట ఓ కార్యక్రమానికి వెళ్లి అక్కడ మహాత్మాగాంధీని చూసి ప్రభావితులయ్యారు స్వాతంత్ర్య పోరాట కాలం నుండి అన్ని రంగాలలోనూ నైతిక విలువల పరిరక్షణ కోసం శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు విశేషంగా కృషి చేసారు. ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లారు. శ్రీ గోపాలరెడ్డి గారు ఒక గొప్ప సాహితీవేత్త ఆయనతో మాట్లాడడమే ఒక విజ్ఞానము ఆయనకు తెలుగులోనే కాక బెంగాలి, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో సైతం మంచి ప్రవేశం ఉంది ఆయన ఆదర్శప్రాయుడైన వ్యక్తి ఆయన గురించి చెప్పాలంటే మనకు రోజులు చాలవు ఆయన మరణం రాష్ట్రానికి, దేశానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటిద్దాము

(సభ రెండు నిముషాల పాటు మౌనం పాటించింది)

మిస్టర్ స్పీకర్ :- ఈ సభను రేపు ఉదయం 9 గంటల వరకూ వాయిదా వేస్తున్నాను

(సభ తిరిగి మంగళవారం అనగా 11.3 97న ఉ. 9 00లకు సమావేశం అగుటకు ఉ 10.49కి వాయిదాపడింది.)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 82-